


**అ**సల్నిద్రెరుగని పట్నం బద్ధకంగా లేచింది!

మొదటి ట్రిప్పు సిటీబస్సులు బర్ బర్రున **గలీజుగా** వున్న వీధులను అలవాటుగా త్రొక్కు**కుంటూ**, గోతులను ధైర్యంగా దాటుకుంటూ **బయలుదే**రాయి!

సూర్యుడు ఛండాలంగా వున్న రోడ్ల మీద **తన కిరణాలను** ప్రసరించడానికి బద్ధకిస్తున్నట్టు యింకా — లేవలేదు...

**పాలసీసాతో**— "మిల్క్‌బూత్" చేరాడు **శివం** — అప్పడే 'బూతుల' గోల వినబడు**తున్నది**. కొట్టుకు ఛస్తున్నారు చూడటానికి **ఛస్తు**న్నట్లున్న బక్కజనం— "క్యూలాంటి" **గుంపుగా** నిలబడి, కలబడి, ఎగబడి — పాల **సీసాల** కోసం యిద్దైపోతున్నారు.

**పాల కుర్రాడు** ఏమీ ఇద్దైపోకుండా తాపీగా **డబ్బులు**, సీసాలు కూడా యిటువి అటూ, **అటువి** యిటూ మార్చుతున్నాడు.

**శివం** — 65 పైసలిచ్చి రెండు పైసలు **కావాలన్నాడు**. ఇది మామూలే. పాల కుర్రాడు **రెండు** పైసలకి కక్కుర్తిపడే శివాన్ని చూట్టా**నికూడా** యిష్టపడక — తతిమ్మా బేరాలకు **చెయి జాచాడు**. శివం రెండు పైసలు వద**ల్లేదు**—యిదీ మామూలే!

"**లెగుబాబూ**! పైసాదేంటి! దాంతో **ఎవరు** మాత్రం మేడలు గట్టాలా?"అంటూ పని మనిషి అప్పాయమ్మో, సూర్యకాంతమో, **చంద్రరేఖో**, ఎవరో ఒకరు శివాన్ని **యీసడించి**, అరుసీసాలో, పది సీసాలో తీసు**కువెం**దుకు ముందుకు తోసుకురావటం కూడా **మామూలే**..."

**కక్కుర్తి** 'శివం'గా పదిమంది కళ్లలో **పడ్డ శివం** కూడ పాలసీసాతో తిరిగిపోతూ —

"అవును పైసాలతో మేడలు గట్టార్రా? **ఏం**? ఎవరు మాత్రం?" అనుకుంటూ **యింటి** మొహం పట్టాడు

కిల్లీ కొట్టుమీద పేపర్లప్పుడే వ్రేలాడదీస్తున్నాడు సోంబాబు. రాత్రి ఓపెనింగ్, క్లోజింగుల మీద చాలా అర్జంటుగా మాట్లాడుతున్న సోంబాబుకి శివం లాంటి మనుషుల మీద పెద్ద యింట్రస్టు లేదు- ఒక పేపరు తీసుకుని తిరగేసి సగం చదివేసి కాని యివ్వడు శివం అదో "జబ్బు".

మళ్లీ యిక్కడా అంతే శివం — హెడ్ లైన్లు చూసి నచ్చితేనే కొంటాడు పేపరు; కాని యిరవై పైసలిస్తే రెండు పైసలు తిరిగిరావనే భయంతోనే ..డబ్బులు తీసిస్తాడు. — సోంబాబుకి. రెండు పైసల్లాంటి చిన్న చిల్లర యివ్వాలంటే బద్ధకం ... దాంతో మేడలేం కట్టాడా? ఏం? కానీ శివం కక్కుర్తి శివం కక్కుర్తేగా ... ఖారాకిల్లీ సొంతంగా కట్టుకుని అప్పుడే వేసుకున్న సోంబాబు దాన్ని తాపీగా నములుతూ "లేదు చిల్లర... సారీ... యిల్దామంటే చాకలేట్ లైదు పైసలే,వొక్క సారీ అంతే..." నని ఉమిసి అటు తిరిగి మరో పనిలో మునిగిపోతాడు.

దుఃఖపడుతూ శివం యింటికి చేరుకుని "పైసాలెలాగా పోతాయి పాలకి మనిషిని పెట్టుకుందామే...అంటే వినవు. రోజూ నన్నే తోలుతావు" అని భార్యమీద అలవాటుగా విసుక్కుని పేపరు తుణ్ణంగా చదవటానికి — వీలైన చోటుకు 'చెంబట్టుకొని' పోతాడు.

సిగరెట్‌లు కొనుక్కుందికి భయం — పైసా పోతుందనే ... అగ్గిపెట్టె కొనాలన్నా హడలే, చిల్లర దగ్గర మోసంచేసి ఓ రెండు పైసలు దిగవిడ్చుకుంటారేమోనని! శివానికి! "పైసాలతో మేడలు కట్టుకుంటారా? ఏం?" అనుకుంటూనే బస్ కండక్టర్‌ని రావలసిన మూడు పైసలు అడక్కుండానే దిగిపోయి బస్సు...దుఃఖపడుతూనే ఆఫీసులో కూలబడ్డాడు. మూడు పైసలు అడిగివుంటే పోయేది ... అని పశ్చాత్తాప పడతాడు.

అడిగితేకండెక్టర్‌విసుక్కుంటాడు—"నీ పైసాలతో మేం మారాజుల మవుతామటయ్యా" అంటాడు...సణుక్కుంటాడు ... "కక్కుర్తి రాస్కెల్! యీ దేశానికి నువ్వే చీడపురుగువి" అన్నట్టు చూస్తాడు...భయపడి శివం ఇక చిల్లర అడగడు ...

పోనీ చిల్లరే వుంచుకుందామా? అంటే ...ఏదీ వేంకటేశ్వరస్వామి హుండీలో కూడా మూడుపైసలు, రెండుపైసలు లేకుండా పోయాయ్. పైసలే లేవు! వాటిని ఎవరికైనా యివ్వాలన్నా "ముష్టి పైసలా?" అంటారని భయం!

శివం రైలుస్టేషన్‌కెళ్లి వాళ్ల షడ్రకుణ్ణి రిసీవ్ చేసుకోడానికి పర్మిషన్ కాగితం పారేసాడు. చిల్లర జేబులో వుందాని తడుముకున్నాడు...లేదు అటెండర్ నడిగాడు."కాఫీ త్రాగితే హోటల్ వా ఁ యిస్తాడు సార్!" అన్నాడు వాడు— ంండు పైసల ఆదాకోసం ముప్ఫైయిపైసలు క్షవరమా?—వద్దులే"అనుకుని—రైల్వేబుకింగ్ కౌంటర్‌లోనే అడిగేడు... "చిల్లర తీసుకురావాలి... ఆ మాత్రం తెలీదా? అన్నాడు క్లార్కు. లెంపలు వేసుకోడం మినహా తతిమ్మా వినయమంతా ప్రదర్శించి, సామాన్యుని పాట బ్రిటిష్ వాళ్లు వొదిలిపోయిన స్టాటస్ సింబల్ అయిన 'ఇంగ్లీషులో' "సారీసార్! ఐ యామి నే హర్రీ" అన్నాడు శివం. "ప్లాట్‌ఫారం టిక్కెట్ ఒక్కటే పారేశాడు క్లర్క్—నీ హర్రీ ఖరీదు 5 పైసలు ఫో! అన్నట్టు...

సీరియస్‌గా 5 పైసలు బాకీ ఆ టిక్కెట్ మీద రాయి అనాలనుకుని— ఛీ! ఛీ! నా 5 పైసలతో ప్రొద్దున అప్పాయమ్మ చెప్పినట్టు వాడేం మేడలు కట్టుకుంటాడా? అనుకొని; రైలింకా రాకపోయినా —పరిగెత్తి, పరిగెత్తి పోయి ప్లాట్‌ఫారమ్ మీద రొప్పుకుంటూ ఆగాడు శివం — లేకపోతే

మాణిక్యం లాంటి ఫ్రెండు ఎవడైనా 'పిరికి సన్యాసీ! 5 పైసలు వసూలు చేయలేకపోయావా ?'' అని నిలదీసి వేళాకోళ మాడితే!— అబ్బే! అవతల రైలుకోసం తప్ప, ధైర్యం లేక కాదు అని చెప్పొద్దూ?...

రైలు లేటుగా వచ్చింది. అదృష్టం బాగుంది షఁడకుడు రాలేదు... శివం కొంచెం ఆనందంగా బయటకొచ్చాడు! అందరూ అన్నివేపులా పరిగెడుతున్నారు... పగిలిపోయిన దీపాలున్నచోట చీకటి చార లెక్కువవుతున్నాయి!—

శివాని కన్నీ మేడలే కనపడుతున్నాయి ... ప్రొద్దున్నే ఆఫీసుకొస్తున్నప్పుడు వాళ్లపాప ''లిటిల్ డ్రాప్స్ ఆఫ్ వాటర్ మేక్‌ద మైటీ ఓషన్'' అని చదువుతున్న పద్యం అప్పుడసలు విన్నట్లేలేదు ... గాని యిప్పుడు — పాప తన చెవిలోనే చదువుతున్నట్లు వినపడుతున్నది...ప్రొద్దున్న అయిదు నిమిషాలు అలవాటు ప్రకారం ''ఆలీసంగా'' బయలుదేరాడు కనుక మనసంతా గడియారం ముళ్లమీదే వుంటుంది—ప్రతికొట్టు గడియారం—ప్రతివాడి చేతి గడియారం చూస్తూంటాయ్ కళ్లు ... తాపీగా వెళ్లే గడియారాలు రైటువిపిస్తాయి కూడా! — ''పైస కోసం కక్కుర్తిపడకపోతే ... మరి యీ మేడలన్నీ కట్టే వాళ్లు ఎలాకడ్తారేవ్? — ఛ! ఛ! ఎన్ని పైసలైతే యింతలేసి మేడలు ?'' కాని — తన క్లాస్‌మేట్ లెనిన్‌బాబు అన్నట్లు—తాజమహల్‌కి [ శ్రీ శ్రీ అన్నాడా ? ... ఏమో శివంతో మాత్రం వాళ్ల ఫ్రెండ్ లెనిన్‌బాబే అన్నాడు — లెనిన్‌బాబు అప్పట్లో సి. పి. ఐ. నాయకుని కొడుకు... యిప్పటి వైనం తెలీదు] రాళ్లెత్తిన కూలీలెవరోయ్?— అనుకున్నాడు శివం. ''అట్లాగ యీ మేడలకి పైసలెత్తిన అర్భకులెవరోయ్?''

''కరప్షన్'' అనుకున్నాడు కోపంగా... ప్రతి మేడలోనూ యిన్నో అన్నో అక్రమంగా మిగుల్చుకున్న దమ్మిడీలుండాలని పించింది!

శివం పెదాలమీద — వోహో! పరమ రహస్యం కనిపెట్టిన బోధిసత్వుని మొహం లాంటి చిరునవ్వు వెలసింది! ''యురేకా!'' ఈ మేడలన్నీ మిగుల్చుకున్న పైసాలతో కట్టారన్నాడు బైటకే... మళ్ళీ తన మాట లెవడూ వినలేదు కదా! అని చుట్టూరా చూసుకున్నాడు శివం. ఎవడిక్కావాలీ మాటలు? సినిమాకి టైమైపోతోంది — మూడు చక్రాల బండ్లమీద వబ్లిసిటీ ''లౌడ్ స్పీకర్‌లు —'' రాహో! రాహో! లేత వయసుగల సిన్నవాడా ?...'' అన్న హొత్తమన్నావా ? కత్తుల రత్తయ్యా!'' అని దంచేస్తుంటే యీ 'శివం' గాడి మాటలు! ఎవడిక్కావాలి?


శివం యిల్లు తాపీగా చేరుకున్నాడు — సూర్యుడరజంటుగా అస్తమించేపాడని విసుక్కుంటూ!

ఇల్లాలు మరికొంచెం పచ్చడి వడ్డిస్తూ, ''యీ పద్దెనిమిది పైసలు, 63 పైసలు, 8 పైసలు, 17 పైసలు లాంటివన్నీ ఎత్తిపారేసి సుబ్బరంగా పావలాలు, యిరవై పైసలు చేస్తేతప్ప మీకు పైసాలతో దొంగ మేడలు కడ్తారన్న వర్రీ పోదండీ!'' అన్నది—

తధాస్తు అన్నారెక్కడో సోషలిస్టు దేవతలు! కూరలేని పచ్చడి మెతుకులు తిన్న శివం ''పొదుపు'' 'పొదుపు' — అంటున్న రేడియో నోరు మూసేస్తాడు — కాని ప్రక్క వాళ్ల రేడియో నోరెలా కడ్తాడు ?

పాప '' లిటిల్ డ్రాప్స్ ఆఫ్ వాటర్ '' పద్యం దంచేస్తున్నది.

శివం—కలత నిద్దర్నుంచి, నగరం దొంగ నిద్ర నుంచి మేల్కొనేసరికి—అబ్బబ్బ ''రోత

కళ్లజోడు లేకుండ మీరు కంటి చూపు పొందగలరు!

మీకు ఇంతకన్న ఎక్కువ ఆనందాన్నిచ్చేవార్త మరొకటి ఉంటుందా!



'కాంటాక్ట్ లెన్స్' అను వాడండి

ఈ 'కాంటాక్ట్‌లెన్స్' లు హ్రస్వదృష్టి, దూరదృష్టి మరియు అఫాకిక్ (కాటరాక్టు ఆపరేషను పిమ్మట), కెరాటోకోనస్, అనిసోమెట్రోపియా, అనిసికోనియా, పోలియోపియా మొదలైన దృష్టిదోషములు కలవారికి ఉత్తమమైనవి.

'కాంటాక్ట్ లెన్స్' లను మీ కంటి పాపలను మీకుమీరే సులువుగా పెట్టుకొనవచ్చును—తీసివేసికొనవచ్చును – కొద్దిదినముల అభ్యాసంతో. మీ కళ్లకు పెట్టుకొన్న ఈచిన్న 'కాంటాక్ట్ లెన్స్' లు ఇతరులకు అగుపించవు. కనుక మీ సుందర ముఖంలో ఎట్టిమార్పును వుండదు.

మీ కంటి వైద్యుని సంప్రదించండి

ఇతర వివరములకు : ఆసియా కాంటాక్ట్ లెన్స్ లేబొరేటరీ

ఫోన్స్ :

ల్యాబొరెటరీ : 13, కిల్‌గ్రిన్ అవెన్యూ, హారింగ్‌టన్ రోడ్, మదరాసు-31.

662600 82722 82595

కార్యాలయము : 5-G, వీరభద్ర అయ్యర్ స్ట్రీట్, నుంగంబాకమ్, మదరాసు-34.

## మీ బిడ్డ సంతోషంగా ఉండాలంటే




# అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్ ఇవ్వండి

OBM.2649 TG

బిడ్డ ఆపకుండా ఏడుస్తూ ఉంటే జీర్ణశక్తి బాగా లేదేమో! పాపకి అమృతాంజన్ లిమిటెడ్‌వారి గ్రైప్‌మిక్స్చర్ ఇవ్వండి. నులినొప్పి, వాయువు, అజీర్ణం పళ్లువచ్చే కాలంలో ఇబ్బందులు త్వరగా తగ్గిపోతాయి బిడ్డ ఇంకా సంతోషంగా ఉంటుంది

అమృతాంజన్ లిమిటెడ్




# గృహిణులకు వరప్రసాదము

అతి త్వరితంగా పూరీలు, చపాతీలు, పత్రిలు తయారుచేయుటకు ఆధునిక సాధనము —

## ప్రీతి ప్రెస్ ప్యాన్

కొడుపు, వత్తిము అవసరంలేదు. మెత్తని పూరీలు, చపాతీలు మరియు పత్రిలు క్షణాల్లో తయారుచేయవచ్చు

ARIES. P.K.




*Manufactured and marketed by.*

**P. KESAVAN & COMPANY**

**P. B. No.1129 T. D. Road, Ernakulam, Cochin-11.**


## పైసా

రోత'', ''కొరత కొరత'' లలాగే వున్నాయి గాని! సోషలిస్టు దేవతలు కనికరించారు! — శివం పాలకి, పత్రిక్కి, ప్లాట్‌ఫారమ్ టిక్కెట్‌కి, అగ్గిపెట్టెకి, సిగరెట్‌కి, బస్‌కి — బ్రతుకులో దేనికీ డబ్బులిచ్చి రెండు పైసలు




లేదా ఒక పైసా కోసం చే జాచనక్కరలేకుండా, అన్నీ దగ్గరగావున్న రౌండ్ ఫిగర్స్‌లోకి పర్దేశారు ''గవర్నమెంటోరు''. వాళ్లకి పూర్ణాంకాలంటే యిష్టం.

శివం మరో సోషలిష్టు సాయంకాలం — సూర్యకిరణాలలో సంధ్యాక్రీడలాడుతున్న మేడలవేపు చూస్తూ —''పోనీలే యికమీదట దొంగ చిల్లర పైసలు, అందులోకీ నా చిల్లర పైసలతో యెవ్వరూ మేడలు కట్టక్కర్లేదు'' అనుకున్నాడు! మళ్లీ అతని పెదాలపై గల చిరునవ్వులోని మెరుపు యీ సారి కూడా తళుక్కుమందిగాని దాన్నెవడూ చూడలేదు. సినిమా బ్యానర్‌మీద కొండంత సెక్సప్పీలు గల వాల్‌పోస్టర్‌నే ట్యూబ్‌లైట్‌ల కాంతిలో అంతా చూస్తున్నారు. శివంకూడా యింతో అంతో సోషలిష్టే కనుక—పైసాలివ్వకుండా దొరికే — ఎంటర్ టైన్‌మెంటు టిక్కు లేకుండా దొరికే ఆ 'బ్యానర్ సుందరి'ని చూడ్డానికి నడక తాపీ చేశాడు...

ఒక గొప్ప అమెరికా న్యాయమూర్తిని ఒక స్నేహితుడు తన పెళ్లి జరిపించమన్నాడుట. జడ్జిగారు తనకి అధికారం లేదన్నాడుట.

''జడ్జికి అధికారం లేదా? అదేమిటి?'' అని ఆశ్చర్యపోయాడు స్నేహితుడు.

''అవునుమరి, చట్టం ప్రకారం వివాహం నేరం!'' అని న్యాయమూర్తి నవ్వుతూ సమాధానం ఇచ్చాడు.